మంజీరా పైప్‌లైన్ లీకేజీకి మరమ్మతులు చేస్తున్న మున్సిపల్ వాటర్ సప్లయి సిబ్బంది

మంజీరా పైప్‌లైన్‌కు మరమ్మతులు

బొల్లారం, నవంబర్ 19: 'మంజీరా పైప్‌లైన్ లీకేజీ' శీర్షికతో మంగళవారం నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. రెండు రోజుల క్రితం బొల్లారంలోని హనుమాన్ ఆలయం నుంచి జెనెక్స్ పరిశ్రమకు వెళ్లే రోడ్డు మార్గంలో మంజీరా పైప్ లైన్ లీకేజీతో భారీగా నీరు వృథాగా పోతున్నదని వచ్చిన కథనంతో మున్సిపల్ కమిషనర్ మంగతాయారు ఆదేశాలతో ఆర్వో నర్సింహులు సూచన మేరకు మున్సిపల్ సూపర్‌వైజర్ శ్రీను, సంపు ఆపరేటర్ శ్రీహరి జేసీబీతో మట్టి తీసి మరమ్మతులు చేయించారు. నీటి లీకేజీని అరికట్టారు. తక్షణమే స్పందించి తాగునీటి వృథాను అరికట్టిన అధికారులకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వాటర్ సప్లైసిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

లగచర్ల గిరిజనులపై దాడులు ఆపాలి

మాట్లాడుతున్న ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ జిల్లా మాజీ సభ్యుడు రవీందర్‌నాయక్

నారాయణఖేడ్, నవంబర్ 19: గిరిజనులపై దాడులు ఆపకపోతే ప్రభుత్వాన్ని గద్దెదింపే వరకు పోరాటం చేస్తామని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ జిల్లా మాజీ సభ్యుడు రవీందర్‌నాయక్ హెచ్చరించారు. మంగళవారం కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గ్రామంలో గిరిజనులపై జరిగిన దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి అల్లుడి కోసం గిరిజన భూములను అక్రమంగా లాక్కోవడమేకాకుండా వారిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడం దుర్మార్గమని మండిపడ్డారు. పరిణామాలు ఇలానే కొనసాగితే ప్రభుత్వాన్ని దించేవరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి, మాజీ ఎంపీటీసీ నారాయణ, టీఆర్ఎస్వీ తాలుకా అధ్యక్షుడు అంజాగౌడ్, కురుమ సంఘం తాలుకా ఉపాధ్యక్షుడు మల్గొండ, నాయకులు శంకర్‌నాయక్, సర్ధార్‌నాయక్, దస్తగిరి, మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

కిష్టయ్యపల్లి భూముల పరిశీలన

రికార్డులు పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ మనోజ్‌కుమార్

జిన్నారం, నవంబర్ 19: కిష్టయ్యపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 166లోని ప్రైవేటు భూములను ట్రైనీ కలెక్టర్ మనోజ్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ భూమిపై రెండు కుటుంబాల మధ్య వివాదం నెలకొనడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూములను పరిశీలించారు. ముందుగా జిన్నారం తహసీల్ కార్యాలయంలో భూ రికార్డులను పరిశీలించిన ఆయన తహసీల్దార్ భిక్షపతితోకలిసి 166 సర్వే నంబర్ వద్దకు వెళ్లి భూమికి సంబంధించిన వ్యక్తులతో మాట్లాడారు. ఆర్ఐ జయప్రకాశ్‌నారాయణ, మాజీ సర్పంచ్‌లు ప్రకాశ్‌చారి, నీరుడి శ్రీనివాస్, గ్రామస్తులు ఉన్నారు.

'డబుల్' సముదాయంలో ట్యాంకర్ నీరే దిక్కు

తాగునీటిని పట్టుకుంటున్న స్థానికులు

కోహీర్, నవంబర్ 19: డబుల్ బెడ్రూంలలో నివాసం ఉంటున్న తమకు వారం నుంచి మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కావడం లేదని నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని దిగ్వాల్ పంచాయతీ కార్యదర్శి రవికుమార్‌ను కలిసి సమస్యలను వివరించారు. మిషన్ భగీరథ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో వారం నుంచి తాగునీరు సరఫరా కావడం లేదని వాపోయారు. గ్రామానికి కిలో మీటర్ దూరంలో ఉండడంతో రోడ్డు వెంట విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఇండ్ల ప్రారంభోత్సవ సమయంలో వారం రోజుల్లోనే అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్న అధికారులు ఇంతవరకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదన్నారు. స్పందించిన కార్యదర్శి ట్యాంకర్ ద్వారా తాగునీటిని సరఫరా చేయించారు.

పారిశుధ్య కార్మికుడి మృతిపై కమిషన్ సీరియస్

బొల్లారం, నవంబర్ 19: బొల్లారం బల్జియాకు జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈనెల 11న మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు నరసింహ పని చేస్తూ డ్రైనేజీలో పడి మృతి చెందిన ఘటనపై కరీంనగర్‌కు చెందిన సోషల్ యాక్టివిస్ట్ షాబుద్దీన్ జాతీయ సఫాయి కర్మచారి కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కమిషన్ డీజీపీ, కలెక్టర్, మున్సిపల్ కార్యాలయాలకు మంగళవారం నోటీసులు జారీ చేసింది. త్వరలో కమిషన్ వైస్ చైర్మన్ బొల్లారంలో పర్యటించి విచారణ చేయనున్నట్లు సమాచారం. పనిచేసే కార్మికులకు ఎలాంటి భద్రత పరికరాలు, జాగ్రత్తలు పాటించకపోవడంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని, బాధ్యులైన అధికారులపై తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సోషల్ యాక్టివిస్ట్ షాబుద్దీన్ కమిషన్‌ను కోరారు. కార్మికుడి కుటుంబానికి రూ.30 లక్షల పరిహారాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

కంపు కొడుతున్నా పట్టించుకోరా?

- అపరిశుభ్రంగా అధికారులు కొలువుదీరే చోటు
- దుర్వాసనను పీలుస్తూ పనులు
- దోమలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పొట్టిపల్లి రోడ్డుపై మురుగు, పేరుకుపోతున్న చెత్తాచెదారం

ఎంపీడీవో కార్యాలయం ప్రహరీ పక్కన మురుగు

పొట్టిపల్లి గ్రామంలో రోడ్డుమీద మురుగు నీరు

ఝరాసంగం, నవంబర్ 19: పరిసరాల పరిశుభ్రతపై అధికారులు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా.. తమ దగ్గరకు వచ్చే సరికి పెడచెవిన పెడుతున్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాంగణం, ఐకేపీ, గ్రంథాలయం, తహసీల్ కార్యాలయాలకు వచ్చే ఉద్యోగులతోపాటు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు కంపు అపరిశుభ్రతతో వచ్చే వసనను భరించలేకపోతున్నారు. ఎంపీడీవో ప్రహరీ పక్కన మురుగు కాల్వ లేకపోవడంతో మురుగు నీరు సరిగా ప్రవహించక చెత్తాచెదారం పేరుకుపోయి పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఈ మురుగు నీరు కార్యాలయం ఎదుట ఉన్న గుంతల్లోకి చేరడంతో పరిసర ప్రాంతాలు కంపు కొడుతున్నాయి. దీంతో దుర్వాసన భరించలేక, దోమల బెడద నుంచి తప్పించుకోలేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. దోమకాటుతో వచ్చే దద్దుర్లు, జ్వరాలతో దవాఖానల పాలవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మరుగుదొడ్ల పైప్‌లైన్ లీకేజ

తహసీల్ కార్యాలయం పక్కన మరుగుదొడ్ల పైపులైన్ లీక్ కావడంతో భరించలేని కంపుకొడుతున్నది. నిత్యం జిల్లా స్థాయి, డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులు పర్యటిస్తున్నటికీ ఒక్క అధికారి కూడా అటువైపు చూడడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కొలువుదిరే చోటు ఇలా ఉంటే గ్రామాల్లో పారిశుధ్యం ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. పొట్టిపల్లి గ్రామంలో రోడ్డుపై మురుగు నిలవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరుతున్నారు.

దోమలు విజృభిస్తున్నాయి

మురుగు నీరు నిల్వతో దోమలు విజృంభిస్తున్నాయి. అవి కుట్టిన వెంటనే దద్దుర్లు వస్తున్నాయి. దోమకాటుతో మలేరియా, డెంగీ, జ్వరం, ఫైలేరియా వంటి విషజ్వరాలు వస్తాయని భయమేస్తుంది. సంబంధిత అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలి.

- అజీజ్, మైనారిటీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు

కలెక్టర్‌ను కలిసిన ఎస్సీ అసోసియేషన్ సభ్యులు

రామచంద్రాపురం: కలెక్టర్‌తో భెల్ ఎస్సీ అసోసియేషన్ సభ్యులు

రామచంద్రాపురం, నవంబర్ 19: బీహెచ్ఈఎల్‌లో నూతనంగా ఎన్నికైన ఎస్సీ అసోసియేషన్ సభ్యులు మంగళవారం కలెక్టర్ వల్లూరు క్రాంతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం భెల్ ఎస్సీ అసోసియేషన్ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను కలెక్టర్‌కు వివరించారు. అంతకుముందు నూతనంగా ఎన్నికైన ఎస్సీ అసోసియేషన్ సభ్యులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొడాలి సురేశ్, సభ్యులు శ్రీను, కోటేశ్వర్‌రావు, ఎలేందర్, జానయ్య ఉన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడండి

జిన్నారం, నవంబర్ 19: జిన్నారం శివారులో సర్వే నంబర్ 1002లోని ప్రభుత్వ భూమిలో నుంచి ప్రైవేటు వ్యక్తులు అనుమతులు లేకుండా వంద ఫీట్ల రోడ్డును నిర్మిస్తున్నారని గ్రామస్తులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కొందరు ప్రజాప్రతినిధులు ప్రైవేటు వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు సహకరిస్తున్నారని తెలిపారు. పూర్తి విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

కూచిపూడిలో చిన్నారుల ప్రతిభ

ఢిల్లీలో కూచిపూడి పోటీల్లో మెమోంటోలు అందుకుంటున్న చిన్నారులు

రామచంద్రాపురం, నవంబర్ 19: కూచిపూడిలో స్థానిక చిన్నారులు రాణిస్తున్నారు. ఆర్సీపురంలోని దేవిశ్రీ చైతన్య లహరి డ్యాన్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్న చిన్నారులు కూచిపూడిలో అద్భుత ప్రదర్శనలు ఇస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో జరిగే నృత్య సంగీత పోటీల్లో ప్రతిభ చాటుతున్నారు. రెండు రోజుల క్రితం దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి సంగీత నృత్యోత్సవంలో అకాడమీకి చెందిన చిన్నారులు పాల్గొని కూచిపూడిలో అద్భుత ప్రదర్శనలు ఇచ్చి అందరిని ఆకట్టుకున్నారు. జాతీయ స్థాయిలో అద్భుత ప్రదర్శన ఇచ్చిన చిన్నారులకు కల్చరల్ ఫైన్ ఆర్ట్స్ ఫెడరేషన్ నిర్వాహకులు మెమెంటోలను అందజేశారు. జాతీయ స్థాయి నృత్యోత్సవంలో తమ విద్యార్థులు అద్భుత ప్రదర్శన ఇవ్వడం ఆనందంగా ఉన్నదని అకాడమి ట్రైనర్ పద్మజ అన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

వినతిపత్రం ఇస్తున్న రవీందర్‌నాయక్

నారాయణఖేడ్, నవంబర్ 19: నారాయణఖేడ్ నుంచి మాసాన్‌పల్లి వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్‌ను తొలిగించి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ జిల్లా మాజీ సభ్యుడు రవీందర్‌నాయక్ ఆర్‌అండ్‌బీ డీఈ నర్సింహులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణఖేడ్ నుంచి బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే ర్యాకల్, తుర్కపల్లి, సిర్గాపూర్, నల్లవాగు, పోచాపూర్, బీబీపేట్, మార్డి, కల్హేర్ గ్రామాల మీదుగా మాసాన్‌పల్లి ప్రయాణికులకు రవాణా కష్టాలు తీరుతాయన్నారు. కార్యక్రమంలో కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షుడు మల్గొండ, టీఆర్ఎస్వీ తాలూకా అధ్యక్షుడు అంజాగౌడ్, సాయి, జైపాల్‌నాయక్ ఉన్నారు.

సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి

జహీరాబాద్, నవంబర్ 19: మొగుడంపల్లి మండలం గోటిగార్‌పల్లి గ్రామాన్ని మల్లారెడ్డి వ్యవసాయ యూనివర్శిటీ విద్యార్థులు సందర్శించారు. జహీరాబాద్ మండలంలోని దిడ్గి శివారులోని డీడీఎస్-కేవీకే కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రావెప్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామాన్ని సందర్శించారు. యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు గ్రామంలో రైతుల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన సూచనలు, సలహాలు, జాగ్రత్తలులపై అవగాహన కల్పించారు. అధునిక వ్యవసాయ పద్ధతులు, సస్యరక్షణ చర్యలు, యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రియాంక, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో అద్భుత విజయాలు

దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 19: దివ్యాంగులు కుంగి పోకూడదని, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో అద్భుత విజయాలు సాధించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. జాతీయ దివ్యాంగుల క్రీడలను అంబేద్కర్ మైదానంలో మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకల్యం శరీరానికి మాత్రమే అని, మనసుకు కాదని స్పష్టం చేశారు. ద్వివ్యాంగుల క్రీడా, విద్య ప్రాముఖ్యత, స్ఫూర్తిదాయకమైన విజయాల గురించి వివరించారు. చదువుతోనే భవిష్యత్‌ను నిర్మించుకోవాలన్నారు. ఐఏఎస్ శిక్షణ సమయంలో తన బ్యాచ్‌మేట్ అజయ్ అరోరా గురించి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆయన పూర్తిగా అంధుడని, పట్టుదలతో ఐఏఎస్ సాధించి రాజస్థాన్ క్యాడర్‌లో విధులు నిర్వహిస్తున్నాడన్నారు. బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సోలార్ సొసైటీ ప్రెసిడెంట్ జుబేదా బేగం చూపిన ప్రేరణను ప్రశంసించారు. తాను ఆదాయం పొందడంతోపాటు ఇతరులకు ఉపాధి కల్పించడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లలితాకుమారి, యువజన, క్రీడల శాఖ అధికారి ఖాసీం బేగ్, దివ్యాంగుల సంఘం నాయకుడు సాయికుమార్, రవి ఉన్నారు.

కస్టోడియన్ భూములను పేదలకు పంచాలి

గుమ్మడిదల, నవంబర్ 19: కస్టోడియన్ భూములను భూమిలేని పేదలకు పంచాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈటీ నర్సింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని లక్ష్మాపూర్ తండాలోని సర్వే నంబర్ 1 నుంచి 59లో ఉన్న వెయ్యి ఎకరాల కస్టోడియన్ భూములను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈటీ నర్సింహ, నాయకులు మహబూబ్‌ఖాన్, మోహన్‌రెడ్డి, దేవేందర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50 ఏండ్లుగా కస్టోడియన్ భూముల్లో లక్ష్మాపూర్ రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారని, వారికి ఆ భూములపై హక్కు కల్పించి పాసుపుస్తకాలు ఇవ్వాలన్నారు.

ఉపాధ్యాయుడికి ఘననివాళి

నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

హత్నూర, నవంబర్ 19: గుండెపోటుతో మృతి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఆత్మకు శాంతి చేకూరాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నివాళి అర్పించారు. హత్నూర మండలం సిరిపుర ప్రభుత్వ పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న భాస్కర్ శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. మంగళవారం తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్, కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, హెచ్ఎం మంజుల పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే

నిజాంపేట్, నవంబర్ 19: మండల పరిధిలోని బాచేపల్లి మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను మంగళవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను అందుతున్న భోజనం, వసతుల గురించి ఆరా తీశారు. అనంతరం ప్రిన్స్‌పాల్ విజయ లక్ష్మికి విద్యార్థులకు నాణ్యమైన బోధన, భోజనం అందించాలని సుచించారు.

యువకుడి ఆత్మహత్య

జహీరాబాద్, నవంబర్ 19: జీవితంపై విరక్తి చెందిన ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన న్యాల్‌కల్ మండలంలోని రాజోలాలో చోటుచేసుకుంది. హద్నూర్ ఎస్ఐ చల్ల రాజశేఖర్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సమీర్(17) తండ్రి ఎనిమిది నెలల క్రితం చనిపోయాడు. తన బావ కూడా చనిపోవడంతో అక్క ఒంటరి కావడంతో బాధతో జీవితంపై విరక్తి చెంది ఆదివారం పొలం వద్ద పురుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు వెంటనే బీదర్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. అతడి తల్లి షభానా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రిడ్జి కింద యాచకుడు మృతి

బొల్లారం, నవంబర్ 19: బొల్లారం ఔటర్ సర్వీస్ రోడ్డు అండర్ వే బ్రిడ్జి కింద భిక్షాటన చేసే ఓ వ్యక్తి నిర్జీవంగా పడి ఉన్నాడని గమనించిన స్థానికులు మంగళవారం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి 55 సంవత్సరాల వయసు ఉంటుందని నిర్ధారించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పటాన్‌చెరు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పటాన్‌చెరు పట్టణానికి చెందిన ఎండీఆర్ ఫౌండేషన్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు మానవత్వంతో ముందుకు వచ్చి యాచకుడికి అంత్యక్రియలు నిర్వహించారు.

నేడు తారాలో పీజీ స్పాట్ అడ్మిషన్స్

సంగారెడ్డి కలెక్టరేట్, నవంబర్ 19: తారా ప్రభుత్వ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాలలో మిగిలిన పీజీ సీట్లను భర్తీ చేసేందుకు ఈ నెల 20న దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. డిగ్రీ టీసీతోపాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు ఫొటోలు, ఒక జిరాక్స్ సెట్‌తో కళాశాలలో సంప్రదించాలని సూచించారు. మిగిలిన సీట్లలో ప్రవేశం పొందేవారికి ఉపకార వేతన సదుపాయం ఉండదని స్పష్టం చేశారు. కోర్సుకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉండదన్నారు. సంబంధిత కోర్సుకు సంబంధించిన మొత్తం ఫీజును అభ్యర్థి భరించాల్సి ఉంటుందని వివరించారు. ఎలాంటి సందేహాలున్నా 94410 69020 నంబరుపై సంప్రదించాలని కోరారు.

ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులు

రాయికోడ్, నవంబర్ 19: మండల కేంద్రమైన రాయికోడ్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో బోధించుటకు సిబ్బంది అవసరం ఉందని తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పాపారావు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన రాయికోడ్ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2024-25 సంవత్సరానికి ఆదర్శ పాఠశాల, కళాశాలలో బోధించుటకు ఉపాధ్యాయులు అవసరం ఉందని తెలిపారు. భౌతిక శాస్త్రం, వృక్ష శాస్త్రం, గణితం బోధించుటకు అర్హత కలిగిన వారు నేరుగా హాజరు కావాలన్నారు. వీరికి రూ.18,200 వేతనం ఉంటుందని పేర్కొన్నారు.

విరాళం అందజేత

జిన్నారం, నవంబర్ 19: మండల పరిధిలోని బేగంపేటలో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ ఆలయానికి మాదారం మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్ విరాళం అందజేశారు. మంగళవారం తన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులకు రూ.50వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా సురేందర్ గౌడ్ మాట్లాడుతూ బేగంపేట గ్రామంలో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ ఆలయానికి తన వంతు చేయూతనిచ్చానని చెప్పారు.

మధుమేహంపై అవగాహన

అందోల్, నవంబర్ 19: యువత డయాబెటిస్‌పై అప్రమత్తంగా ఉండాలని ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ మనోజ్ అన్నారు. మంగళవారం జోగిపేటలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మధుమోహంపై అవగాహన కల్పించి కరపత్రాన్ని విడుదల చేశారు.

జీవన జ్యోతి బీమా చెక్కుల పంపిణీ

నిజాంపేట్, నవంబర్ 19: ఎస్‌బీఐ ఖాతాదారులు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమాకు దరఖాస్తు చేసుకోవలని ఎస్‌బీఐ నిజాంపేట్ బ్రాంచ్ మేనేజర్ సురేశ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రమైన నిజాంపేట్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మంగళవారం ఈ బీమా కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన గట్టుమీది గోపాల్, గోబుల అంజమ్మ, గూల సాయిలు అనారోగ్యంతో మరణించగా నామినీగా ఉన్న వారికి రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. మినీ బ్యాంక్ సిబ్బంది జనార్దన్‌రెడ్డి, మన్మోహన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ సాయిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సబితాలింగారెడ్డి, మాజీ సర్పంచ్ జగదీశ్వర్ చారి పాల్గొన్నారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
ప్రధాన కార్యాలయం: వరంగల్ ప్రాంతీయ కార్యాలయం: సంగారెడ్డి

వేలం అమ్మకం ప్రకటన (బంగారం)

దిగువ తెలిపిన వ్యక్తులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, వారు తమ రుణ ఖాతాలలో బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా వారికి నోటీసులు పంపబడినవి. అందువల్ల, **29-11-2024**న లేదా ఆలోగా బకాయి మొత్తాలు మరియు ఇతర ఛార్జీలు చెల్లించి తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విడిపించుకోవాల్సిందిగా వారు కోరబడుతున్నారు. విఫలమైనచో సదరు సెక్యూరిటీలు **29-11-2024**న సా॥ **4.00 గం.కు** లేదా తరువాత ఏదేని ఇతర అనుకూలమైన తేదీన బ్యాంక్ పూర్తి విచక్షణ మేరకు తదుపరి నోటీసు లేకుండా **సంబంధిత శాఖల** వద్ద బ్యాంక్ ఆవరణ వద్ద రుణగ్రహీత ఖర్చుతో బహిరంగ వేలంలో బ్యాంక్ ద్వారా విక్రయించబడతాయి.

క్ర. సం.	బంగారం రుణ ఖాతా నెం.	రుణగ్రహీత పేరు & చిరునామా	బంగారం గ్రాములో	శాఖ పేరు
1	73208835273	మీసాల భాగ్యమ్మ భర్త వసంత రావు, ఇం.నెం. 4-84/1, మరెపల్లె (గ్రా), కొండాపూర్ (మం), సంగారెడ్డి (జిల్లా).	30.4	అనంతసాగర్ (8120) Mob No.9490157375
2	73209426859	ఫరీదా బేగం భర్త ఫహీం, ఇం.నెం. 4-1, మార్క్స్ నగర్ కాలనీ, బండ్లగూడ గ్రామం, RC పురం, సంగారెడ్డి.	23	అశోక్‌నగర్ (8115) Mob No.9440903959
3	73209751288	మందుల సువర్ణ భర్త రాజేందర్, ఇం.నెం. 10-47, కంచెర్లగూడెం, పటాన్‌చెరు, సంగారెడ్డి.	18.15	భూమార్ (8199) Mob No.8331010464
4	73208668936	B రాహుల్ తండ్రి బహదూర్ సింగ్, ఇం.నెం. 11-12/4, బాలాజీ నగర్, మల్లన్న బస్తీ, బొల్లారం.	23.17	IDA బొల్లారం (8164) Mob No.9440903922
5	73209338962	బంగారాల ఆశమ్మ భర్త యాదయ్య, ఇం.నెం. 1-108, పాత బస్తీ, బొల్లారం.	15.05	IDA బొల్లారం (8164) Mob No.9440903922
6	73204121921	వడ్ల శ్రీధర్ తండ్రినాగభూషణం, జిన్నారం (గ్రా & మం), సంగారెడ్డి	81.42	జిన్నారం (8110) Mob No.9490157368
7	73219513504	గొండ్ల నర్సింహ గౌడ్ తండ్రి పోచ గౌడ్, ఇం.నం. 1-41, కొడకంచి (గ్రా), జిన్నారం (మం), సంగారెడ్డి	75.35	జిన్నారం (8110) Mob No.9490157368
8	73209805622	సురేష్ తండ్రి సిద్రం, ఇం.నెం. 4-1, అంబేద్కర్ కాలనీ, RC పురం, సంగారెడ్డి.	7.29	LIG కాలనీ(8208) Mob No.8331043822
9	73201263562	మైలారం శ్రీనివాస్ రెడ్డి తండ్రి వెంకట రెడ్డి, ఇం.నం. 9-62/12 రోడ్డు నం.7, విద్యానగర్ కాలనీ, PR పల్లి, సంగారెడ్డి.	89.33	పోతిరెడ్డిపల్లి X రోడ్డు (8175) Mob No.9490157406
10	73222546397	ఫరీదా బేగం భర్త ఫహీం, ఇం.నెం. 4-1, మార్క్స్ నగర్ కాలనీ, బండ్లగూడ గ్రామం, RC పురం, సంగారెడ్డి.	20.6	రామచంద్రాపురం (8172) Mob No.9490157403
11	73222546658	ఫరీదా బేగం భర్త ఫహీం, ఇం.నెం. 4-1, మార్క్స్ నగర్ కాలనీ, బండ్లగూడ గ్రామం, RC పురం, సంగారెడ్డి.	19.4	రామచంద్రాపురం (8172) Mob No.9490157403
12	73208609129	ఎర్ర శోభ భర్త దుర్గయ్య, ఇం.నెం. 1-63/9, ఎల్మగూడ (గ్రా), హత్నూర (మం), సంగారెడ్డి.	21.18	వడ్డెపల్లి (8155) Mob No.9490157398
13	73208641164	మహమ్మద్ రఫీఖ్ తండ్రి షబీర్, ఎల్మగూడ (గ్రా), హత్నూర (మం), సంగారెడ్డి.	17.99	వడ్డెపల్లి (8155) Mob No.9490157398
14	73208676877	దేవులపల్లి పావని భర్త బీరప్ప ఇం.నం. 30-26, చింతల్, మేడ్చల్ మల్కాజ్‌గిరి.	50.34	వడ్డెపల్ల